నాటిక

ఋణానుబంధం

శ్రీ కొడాలి గోపాలరావు

ఇందులో

రత్తయ్య	...	ధనిక రైతు
సుబ్బారావు, సీతారామయ్య	...	రత్తయ్య అల్లుళ్లు
ఆచారి, గిరి	...	డాక్టర్లు
లక్ష్మి, శోభ	...	రత్తయ్యకూతుళ్లు

(ధనిక రైతు రత్తయ్య గృహంలో అలారం గడియారం అయిదుగంటలు కొడుతోంది. క్షయ వ్యాధితో బాధపడుతూన్న రత్తయ్య దగ్గుతాడు.)

రత్తయ్య: అమ్మాయ్! శోభా! శోభా! (క్షణం వ్యవధి తరువాత) లక్ష్మి! లక్ష్మి! అబ్బా! ఒక్కర్తెనా పనులే (అర్థాక్షరాల తర్వాత నెమ్మదిగా ముఖ్య శబ్ద దగ్గుతూ పాట పాడుతాడు.)

"ఏతీరున నను దరుమ జూచెదవో
యిన వంశోత్తమ రామా!
జాతరయా భవ సాగర మీదను
నడప దశోక్షణ రామా!"

(పాట పెమ్మటిగా అంతమౌతుంది)

ఓ రామచంద్ర ప్రభూ! యిది నాకు శిక్షా! లేక కర్మా? (ఆగి) శోభా! (దగ్గుతాడు)

లక్ష్మి: ఆ...వస్తున్నా నాన్నా. అబ్బబ్బా! నాకు వుండండిరా. ఇట్లా నాళ్ళకు చేతులకూ చుట్టుకుంటే యెట్లా పనులు చేసుకోవడం? ఏమండీ యీ అయిదు గంటలు కాకపోయినా యింకా చాలాసేపుంది నిద్ర! యీదాస్త మూసం నిద్రలేచేదేంటి?

సుబ్బా: ఊ...ఏంటిలా కెనడా యింకేలాగా గూబలు పగిలేలా కేకలేస్తావు?

లక్ష్మి: అయ్యో కర్మ! నిద్రకు పగలా రాత్రి లేదండీ! ఎంత మీకు బరువుబాటుంటే మాత్రం యింత పిడ్డూరమా!

సుబ్బా: ఆ మొదలెట్టావ్ గోల!

లక్ష్మి: నాది గోలా?

సుబ్బా: కాదు జోల!

లక్ష్మి: సరిలెండి మీ సరసం. చప్పుడవ్వకుండా ఆ విసనకర్ర విసుక్కోండి. అక్కడ నాన్న పిలుస్తున్నాడు. ఏరండోయ్! అలా వెళ్ళిపోతా లేమిటి? యీపిల్లల్ని కాస్త సమదాయించి మరీ వెళ్ళండి!

సుబ్బా: రండిరా వెధవల్లారా! ఉసుళ్ళపుట్టలాగా తొలికే ఎంబడతా రేంటి అమ్మఘోరికి? రండి!

రత్తయ్య: లక్ష్మి! లక్ష్మి!!

లక్ష్మి: ఆ! వస్తున్నా నాన్నా! పాడుగోల పిలవటం మొదలెట్టావంటే పెద్దగా గిరవచ్చినా నాకు పట్టి పెట్టవు. అక్కడికెళ్ళేస్తారా? లేస్తే మర్చిపోతారా!

సుబ్బా: పరేలే వెళ్లు, వెళ్లు

లక్ష్మి: అలా విసుక్కుంటా రేంటి? అయ్యోర్మా! మొగుడన్న మేలేగాని...(క్షణం వ్యవధితరువాత)

సీతా: పేరూపాది పెత్తనం నీదే కదే? ఆ పెట్టెకాళ్ళం చేతులిలా పారేదు

శోభ: అక్క చేతులతో అత్త వాంటి కొచ్చి పెత్తనాల కోసం ఎన్ను చేయు పెట్టింది తిని, చెప్పింది చేయండి.

సీతా: [illegible] ఆ రాచకార్య మేదిలో

శోభ: ఈ సీత తీసుకు కెళ్ళి లాంత్రీలో పడి... ఏంటిలా కోపంగా చూస్తావు? (నవ్వు) అయ్యగారికి పనులు తక్కువ గాబోలు! మన పని మనకే తప్పితే ఎలాగండి. ఆ నాళికి రెండు రోజులనుండి కలుపు పనికి వచ్చాడు గాదు.

సీతా: నీకు పనులు చెప్పడమే తెలుసుగాని, పరులు మర్యాద లేమి తెలుస్తాయి. ఇప్పుడీ చీరలు లాంత్రీ రెండుకు? కొత్త చీరలు తీసి కట్టుకోరాదు. చూసేందుకు నాకు, కట్టుకున్నందుకు నీకు, ఆనందంగా వుంటుంది.

శోభ: నాల్గెండి యీ చదసం! కొంపగుండబడయ్యే కోరికలు. తప్పపని కాకులుకూడ పెట్టే బుద్ధులు కనబడవ్. యింకా నయం, మా నాన్న ముప్పయి వేలు రూపాయలు కట్టుమీయబట్టి గాని

సీతా: ముష్టి ముప్పయి వేలకు మురికి నాకు కట్టుకున్నవాడి దగ్గిరే పుట్టింటివాళ్ళను గురించి ఏదు పూర్యాగా లేకుండా పొగుడుతున్నావ్

శోభ: ఎగిలిన నాళికేకపోయినా పొయినం మాత్రం జాస్తి అంత రోషం గలవాళ్ళు అత్తగారి తిండికి ఆశపడ్డ మెందుకు? సర్లండి. ఊరు...

ఆయన దగ్గిరకెళ్ళొస్తానా? ఏంటం డోయ్ మిమ్మల్నే! అలా వెళ్ళిపోతా రేంటి పలకకుండా? (క్షణకాలం వ్యవధి)

రత్తయ్య: ఎత పిలిచినా పలికాడు కాదు, యేం చేస్తుందమ్మా శోభా?

లక్ష్మి: అది నాకెలా తెలుస్తుంది నాన్నా? అష్టమానం మొగుడు కెదురుగా కూర్చొని మాటచెల్లగాడి తేనే సరిపోతుందా? రెండు గంటలనుంచీ వంచిన నడుం యెత్తకుండా పనిచేస్తున్నా ఎక్కడి పనులక్కడే వున్నాయ్: యింకా సందవాకి శ్రేచిమ్మలేదు. లాంపులు వెలిగించలేదు పిల్లలకు నీళ్ళు పోయలేదు పనికి పోతరాజు, తిండికి తిమ్మరాజాయె. పోనీ చిన్న పిల్లలే అని వూరుకొంటే అత్తలాగా కూర్చొని ఆరుళ్ళు వెలుతుంది. నేను వంటేడి, మనుషులతినే తిండి కాదట. కూర్చోలో ఉప్పులేదని పాలపై మీగడ తీసిందని వెక్కిరింపులూ, వేళాకోళాలు. నే చేయలేను యీ పాడు చాకిరి

రత్తయ్య: నే మందలిస్తాలేమ్మా! శోభకు యింత చిన్నతనం పోలా.

లక్ష్మి: చాల్లే నాన్నా. మీగారాబానికొక్కడా ఒక హద్దూ పద్దూ వుండాలి. ఇంటిచుట్టూ అమ్మలక్కలు యేం చదువుకుంటున్నారో వెళ్ళి విను తెలుస్తుంది. మన కాంతి జరుగుబాటున్నా, ఇంత విరగబాటు పనికిరాదు. కలుకు రత్నలక్కలు యేమంటున్నారో నీ చెల్లెలు యజమాన్యం పింగాలించుకొని మొగుడి కెదురుగా కూర్చొని ముచ్చట్లేసా, మాసలాడిన కేసున్నా మంచీ చెడ్డా చూసే దుంటా" అంటున్నారు.

రత్తయ్య: బొమ్మా యిద్దరు ఆడపిల్లలిల్లోవుండి అయిదుగంటలు కాకపోవడమేంటి మహా ఎవరింటికి యెక్కువ చేస్తున్నావ్? నాన్న దగ్గర నన్ను గురించి యెందుకిలా చాడీలు చెప్పడం?

లక్ష్మి: మాదానా నాన్నా? నే నిప్పుడు చాడీలు చెప్పానా?

శోభ: యింకాకటి నుంచీ నాన్న దగ్గర నువ్వు నోరు పారవేసుకోవడం నేను వింటూనే వున్నా

లక్ష్మి: భగవంతుడు, నాకే దయ్యా – అందరికీ పెట్టాడు నోరు

రత్త: శోభా! నీకు రాను రాను ఆలాంటి పాడుబుద్ధులు పుడుతున్నాయేంటే?

శోభ: అనండి నాన్నా, అనండి. అంతా నన్నేగా అనేది నన్నజాస్తే రికార్డులో నిప్పూ– పోయేటు ది

లక్ష్మి: [illegible] నాతి [illegible] అడుకు [illegible] తిం- [illegible] వుం- [illegible] లేకుండ

శోభ: ఓ యమ్మో! [illegible] యిన్ స్టూడ్ బిడ్డల్ని కుతీకిన [illegible] నాకు ఉడ్డలు లిక్కుంటే నీకొచ్చా నామోషి యేకటో!

లక్ష్మి: ఇంకా యెలా నాన్నా యీ కొంపలో వుండేది? యింత కయ్యాలి తగాదాలైతే ఎలా? అయ్యో, అయ్యో కాస్త నెమ్మదిగా మాట్లాడవమ్మా తల్లీ! నలుగురూ వింటే నవ్వి పోతారు.

శోభ: నవ్వుకూనే వున్నారు నీ కయ్యాలితనం చూసి.

రత్తి: శోభా! శోభా!! బాగా బ్రతికిన నన్ను బజారున పేయ దలచు కున్నారా?

లక్ష్మి: నువ్వు కూడా నన్నే అంటాంకే నాన్నా? యిప్పుడు నేనే మన్నానని?

శోభ: నువ్వు వంకాచేసేనమ్మా నేనే కయ్యాలిడాన్గి. (ఏడుస్తూ) పొపిష్టిదాన్ని, అమ్మ చావక ముందు నేనేంచేస్తే అందరికీ కల్లగా వుంటేను.

రత్తయ్య: నేనికీ ఏడుస్తావ్? నే చావలేదనా? (ఆయాసంగా దగ్గాడు).

శోభ: నువు చావటం కేనికి నాన్నా? నేనే చస్తే అందరికీ బాధా, బరువూ తీరిపోతుంది.

లక్ష్మి: నాన్నా యింత ఘోర వ్యాధితో కుమిలిపోతూవుంటే నీకు అలా డాకి దెబ్బలించి యేడవడానికి యిది సమయమా?

రత్త: నువ్వూరుకో లక్ష్మీ! (దగ్గు, ఆయాసం)

శోభ: పూరుకోకు యింకేం జేస్తుందిలే నాన్నా! మీచేతి నన్నడ్డ మైన తిట్లు తిట్టించి నేనంటే మీ కనమ్యాసేసెటట్లు చేస్తేనేగాని దాని కళ్ళు చల్లబడవ్, నవ్వినా చచ్చువిన్నట్టగదూ. ప్రొద్దుట దొంగతనంగా నీ యింట్లోకెళ్ళి దాన్ని మొర్చాలాగా ఏంటో వెతికింది నువ్వు దానికి అన్యాయం నాకు విమం పెడతావా? (ఏడుస్తూ) మా అమ్మే వుంటే...

రత్తయ్య: (కోపంగా) అమ్మా లేదూ అధ్వాన్నమూ లేదు నోరుముయ్ ఏమే లక్ష్మి నువు నాయిష్టెట్టి తెచ్చావా?

లక్ష్మి: ఔనా!...

రత: ఔనా?!...దొంగతనంగా నా పెట్టె తెరవాల్సిన అవసర మేమొచ్చింది?

లక్ష్మి: (చిరాగ్గా) అదేంటి నాన్నా! నేను పరాయివాన్నయి నట్టు మాట్లాడుతావేం? నీయిష్టెట్టి తెచ్చే అధికారం నాకు లేదా ఏంటి? ఇందులో దొంగతనం ఏముంది?

రత్తయ్య: నీకేం నాన్నా నన్నడి గితే చెప్పేస్తాన్గా! నాకెందుకు చెప్పలేదు.

లక్ష్మి: ఎలా చెప్పడం? అప్పుడు నీవూ నిద్ర పోతుండికి!

రత్తయ్య: నే నిద్ర పోతు న్నానా? ప్రొద్దుట కన్నిద్ర పోయా నటే? నాకు తెల్సు మీ యిద్దరి దుర్బుద్ధులు. నన్ను బ్రతికుండగానే చంపాలని, నవ్వలపాలు చేయాలని వచ్చిన కలంలాగా వీధిలో పడవేసి నక్కల్లా పీక్కు తినాలను కుంటు న్నారు చెళ్ళాడి. (బాధ) ఓరి భగవంతుడా! నాకు చావెందుకు రాదురా తండ్రీ!! (దగ్గు)

లక్ష్మి: నాన్నా!

రత్త: ఛీ! ఛా... అవసరికి. రెండు గంటలనుండి కాస్త మందు తెచ్చిపెట్టడాని కెవరికీ చేతులు రాలేదు. యిన్నప్పెట్టెలు తెరవడాని కైతే (ఆవేశంలో బాగా దగ్గు వస్తుంది.)

శోభ: అయ్యో! కాలుగ్గి బుగ్గయి పోను, ఆ మందుమూలే మరిచాను. పెళ్ళి తెస్తానుండు నాన్నా.

లక్ష్మి: అయ్యో నా తెలివి తెల్లబోసు. ఇందాకటినుండీ అను కోవడమేగాని పెళ్ళి తెచ్చానుగాదు మందు. ఇంక నాన్నకు కోపం వస్తుందంటే రాదు. పెట్టెలా తిట్టినా నువ్వేగా నాన్నా! పెళ్ళి మందు తెస్తానుండు. (క్షణం వ్యవధి)

శోభ: అబ్బ! వుండవమ్మా తల్లీ! ప్రతిదానికీ అడ్డం వస్తావ్. ఆళ్ళేంటి, చేతిలో గ్లాసు లాక్కు పోతావ్?

లక్ష్మి: నోరుమూసుకొని వెళ్ళర తలికి నాన్నను మంచి చేసికొని నువ్వాడబోయే ఆటకంతా నాకు తెల్సు

శోభ: చేసేదా అంత మూస్తగా లిని? నాకూ తెల్సు నీ పన్నాగా లన్నీ!

లక్ష్మి: దారిద్రం లే!

శోభ: ఆ గ్లాసిలా తే:

లక్ష్మి: లేస్తానా లేదనా?

శోభ: ఇస్తానా వద్దనా?

లక్ష్మి: ఇవ్వను.

శోభ: వద్దూ?

లక్ష్మి: ఎన్ని సార్లు చెప్పాలి యియ్యనని? నీకూ చెప్తూనా లేక పోతే సు.

శోభ: నీకంటె అంత లేకుండా బ్రతుకుతుందెరా?

రత్తయ్య: శోభా! లక్ష్మి!! ఏమిటే! ఏంటిటా తగాదాలు? నాకు మందూ వద్దు మట్టీ వద్దు బయటికి రండి. మీరు అక్కచెల్లెళ్ళా? ఆ జన్మ విరోధులా? కొట్టుకు చస్తారా ఏంటి? (దగ్గు ఆయాసం; క్షణం వ్యవధి)

లక్ష్మి: ఇదిగో నాన్నా! మందు.

రత్తయ్య: లక్ష్మి! ఏంటమ్మా ఆ తగాదాలు? నలుగురూ వింటే ఏమనుకుంటారు? పెద్దవానివి నీకన్నా తెలియ నక్కర్లా?

లక్ష్మి: అనండి నాన్నా? అందరికీ నేనేగా లోకువ (ఏడ్చి) మందీ మందు త్రాగండి.

శోభ: ఇదిగో నాన్నా మందు.

రత్తయ్య: శోభా! ఒక్కటేందు యిద్దరూ జేశేవాలటే? అసలే యీఘోర వ్యాధితో కొంత చచ్చాను. మీ విరోధాలు చూడలేక రోజురోజు చస్తున్నాను. నేను బ్రతికుండగా మీ యిద్దరికి సంధీలేమా యీ యింటికి శాంతిలేదు.

శోభ: ముందు మందుతాగండి వెళ్ళిం దెవరు నాన్నా?

రత్తయ్య: (అయిష్టంగా) నువ్వే నమ్మా!

లక్ష్మి: ముందుగా మీవర్గదు కచ్చిందెవరు నాన్నా?

రత్తయ్య: నువ్వేనమ్మా!

శోభ: దిక్కుమాలినదాన్ని నేను పనికిరానిలాగానే నామందుగూడ పనికిరాలేదుగా బోలు!

రత్తయ్య: పనికిరాదని ఎవరన్నా రమ్మా!

లక్ష్మి: అయితే నాకుండేనా అంత తీసేసినిందినాన్నా?

రత్తయ్య: అని నేనన్నానా?

లక్ష్మి: అనకపోతే మరేమందు త్రాగండి.

రత్తయ్య: త్రాగుతానమ్మా!

శోభ: నీకు చిన్నకూతురు కావాలనుకుంటే నా మంచే త్రాగాలి నాన్నా.

రత్తయ్య: త్రాగుతానమ్మా త్రాగుతా ఆ రెండు గ్లాసులిలా యివ్వండి

లక్ష్మి: అయ్యో! యీరెండు మందులు త్రాగి బ్రతకడానికేనా నాన్నా?

శోభ: పాత మందు పనికి రాదన్నాడు నాన్నా డాక్టర్‌గారూ! అయినా యిన్ని కల్పించింది ఆ మందులో ఏం కలిపి తెచ్చిందో.

లక్ష్మి: నే నమ్మా. అందరికీ విసాలు కలిపిచ్చే. నువు తెచ్చింది అనుభవం గాబోలు పాడు మందు. ఈ మందును గురించి యింత మారామ్యాడుకుకలేనాన్నా! పారేస్తున్నాలే (పారేస్తుంది. గ్లాసుండి పగిలిన ధ్వని వినిపిస్తుంది)

రత్త: లక్ష్మీ! లక్ష్మీ!! నేనిలా గ్లాసులా పగుల గొట్టావ్? (దగ్గు, ఆయాసం)

లక్ష్మి: నా చేతో యిచ్చినట్టే విసురేసి నాన్నా! మీ ముద్దల కూతురిచ్చిన అపూర్వ సంజీవిని త్రాగు.

శోభ: నామందు త్రాగుతున్నా పనికానా ఏడుపెందుకులే నాన్నా? పారవేస్తున్నాలే పాడుమందు. మీ మనసుకు శాంతి లేకుండా కసిందు. (గ్లాసుపడి పగిలిన శబ్దం).

రత్తయ్య: శోభా! శోభా!! నువ్వూ పారవేశావటే! అయ్యో! అయ్యో!! మీరిలా కయ్యానికి కత్తులు గట్టుకు కూర్చున్నారేమే. ఓరి భగవంతుడా! ఇకమీ వరకంతా తండ్రీ (బాగా దగ్గుతెర వస్తుంది. ఆయాసం)

లక్ష్మి: ఏడుకొండలవాడా వెంకట రమణా! మా నాన్నకు ఈ క్షయ వ్యాధి తగ్గితే నీ కొండకొచ్చి నిలువు దోపిడిస్తా!

శోభ: ఓ వెంకటాద్రి కనకదుర్గమ్మ తల్లీ మా నాన్న ఆరోగ్యం కుదుట బడితే, నీకు అభిషేకం చేయించి అన్నాలు పోయిస్తాను.

రత్త: (దగ్గి) అబ్బ! దాహం! గొంతెండి పోతుంటే లక్ష్మీ! మంచి నీళ్ళు. ఈ వృద్ధాప్యంలో నాకు కాళ్లు గూడా పడిపోవాలా? ఏ జన్మ చేసు కొన్న పాపఫలమో!?

శోభ: మీరు బాధ పడకండి నాన్నా! నే వెళ్ళి తెస్తాను మంచి నీళ్ళు.

రత్తయ్య: వెళ్ళి రాయమ్మా శోభా! వెళ్ళిరా. (క్షణం వ్యవధి)

లక్ష్మి: నాన్నా!

రత్తయ్య: ఏం కావాలమ్మా లక్ష్మీ!

లక్ష్మి: [illegible] మీ ఆస్తి కన్న [illegible] నాన్నా? (బాధ) [illegible] నాకే [illegible] పోతుంది. కొండంతనాన్నవు నువ్వున్నావను కుంటే, ఈ పాడు వ్యాధి నిన్ను పట్టుకు పీడిస్తూంది

రత్త: ఈ వయసులో బ్రతికుండి మిమ్మల్ని బాధపెట్టేకంటే రాలి పోవడమే చాల మంచిదమ్మా!

లక్ష్మి: అయ్యో! అంత మాటనకండి నాన్నా! నువ్వు [illegible] లేకపోతే యింకా మాకు పుట్టింటి పరువుకుంకు మేముంది నాన్నా.

రత్తయ్య: అశుంటమ్మా లక్ష్మీ! మీకేలాటు చేశానన్నారు? పెళ్ళి నాడు ముప్పయి వేల కట్నం యిచ్చి నువ్వు కోరుకున్న భర్తను తెచ్చాను కదమ్మా!

లక్ష్మి: అమాయకపెదరుకాదంటారు నాన్నా? అయినా ఐదుగురు పిల్లలున్న నాకు యీ ముష్టి ముప్పయి వేలేం సరిపోతాయ్? ముగ్గురు ఆడపిల్లలకి కిట్నాలూ కానుకలూ, అల్లుళ్ళ అరిణాల క్రిందే ఆ ముప్పయి వేలూ హరించుకు పోతాయ్. యింకా మన పిల్లలేం దిండుంటారు? గంపెడు సంసారంతో నే పడేపాట్లు చూస్తున్నా వుగా. నీ మనుమన్ని దరిద్రున్ని జేసి పోతావా నాన్నా.

రత్తయ్య: పిల్లలకు కావలసింది ఆస్తి కాదమ్మా; చదువూ, వివేకం విజ్ఞానం కావాలమ్మా. (దగ్గాడు)

లక్ష్మి: తుగోజుల్లో డబ్బుంటే అరక్షీ వున్నట్టే నాన్నా.

శోభ: ఇదిగో నాన్నా! మంచి నీళ్ళు!

రత్త: ఇలా తేమ్మా శోభా! (ఇస్తుంది) అబ్బ! చల్లగా మంచు గడ్డలాంటి నీళ్ళు తెచ్చే వేమే, యెలా యిచ్చావే?

లక్ష్మి: నేనెళ్ళి కట్టీళ్ళు తెస్తా నుండు నాన్నా.

రత్తయ్య: వెళ్ళిరమ్మా! వెళ్ళిరా తొందరగా! (దగ్గుతుంది)

మాట

ఎంతాని పిలిచేను ఆరోగ్యవాణా! చింతాలు నమంచిచిలు నువ్వు నేవ్వు పంగోనుసలీ మీదిపరిపాసమేలయ్యా? నిరతాము నీవాని కెరవమ్మ నాగయ్యా! కరుణించి బాపాలు కళ్యాణరామయ్యా.

శోభ: (సుఖ్యలో అందుకొని) నాన్నా! నాన్నా!! పిలుస్తుంటే పాటలు పాడతారేం నాన్నా?

రత్తయ్య: ఏంటిటమ్మా శోభా?

శోభ: నా మాట చేం జేశావ్ నాన్నా?

రత్తయ్య: నీ మాటేంటిటమ్మా? నన్ను కాస్త విశ్రాంతిగా బ్రతికనివ్వ కపోతే?

శోభ: నువ్వు బ్రతికితే నేనిపో తుందా? నేను బ్రతకొద్దూ?

రత్తయ్య: ఇప్పుడు నీ బ్రతుకేం లోటొచ్చిందమ్మా! తిల్లిపోయి నాళ్ళతో పెట్టి నాపాడులూ వచ్చి ముప్పయి వేల రూపాయల కట్నం పెట్టి కొని పెట్టాను నీకు నచ్చిం ధిక్కు. (దగ్గుతాడు.)

శోభ: మొగుడు ముఖం చూస్తే ముచ్చట తీరుతుందిగాని ఆకలి తీరు తుందా నాన్నా? నిన్న యీ వ్యాధి రోజు రోజుకు పీల్చి పిప్పిచేస్తుండే ఏ రోజు నువు మమ్మల్ని అన్యాయం చేసిపోతావో తెలియకుండా వుందా? నీ కంఠంలో ప్రాణం వుండగానే...!

రత్తయ్య: [illegible] వుండగానే చెప్పమ్మా ఆ గాలానే?

శోభ: ఏంలేదు నాన్నా నీ పేర్న వున్న ఆస్తికి ఫలానా అని మేము పెడితే...

రత్తయ్య: (దగ్గి) ఆస్తిగురించి భయపడుతున్నారుగాని, ఆపదలో వున్న కన్నతండ్రిని గురించి ఆలోచించలేపోతున్నారమ్మా!

శోభ: (ఏడుస్తూ) ఆలోచించి మాత్రం నిన్ను అపదనుండి తప్పించ గలమా నాన్నా?

లక్ష్మి: ఇదిగో నాన్నా! మంచి నీళ్ళు.

రత్తయ్య: ఇలా తేమ్మా లక్ష్మి (ఇస్తుంది) అబ్బ కాలిపోతున్నాయ్ గడ్డ చేతులు.

లక్ష్మి: ఇదేం పాడుమేళం నాన్నా? ఇంకెలాగీకు సేవజేయటం? ఇలా ప్రతిదానికీ వంకలు పెడితే యిక మా చేతగాదు.

శోభ: మీ మాట చెప్పుకుంది గదా అని యింకెహింస పెట్టకూడదు నాన్నా మనుషుల్ని.

రత్తయ్య: (బాగా దగ్గు, ఆయాసం. రక్తం పడుతుంది నోటినుండి)

శోభ: } అమ్మో రక్త! రక్త!!
లక్ష్మి: }

రత్తయ్య: ఒరే సుబ్బారావ్? సీతారామయ్యా!! మీరన్నారండిగా నాయనా! (దగ్గు – క్షణకాలం వ్యవధి)

* * *

లక్ష్మి: ఏంటండోయ్! త్వరగా వెళ్ళి డాక్టర్ ఆచారిగార్ని తీసుకు రండి. ఆ ఆస్తికి ఫలానా అని పేరు పెట్టేదాకా ఆ ప్రాణం వుంటుందో పూడుతుందో.

సుబ్బా: ఏం అంత ప్రమాదంగా వుందా?

లక్ష్మి: ప్రమాదమేంటండీ? రక్తం పడుతుంటేను. త్వరగా వెళ్ళి రండి. శోభ అనుకున్నట్టే జరుగు చేసుకొని అస్తులు రాయించుకోవా లని ఎస్తులు వేస్తూంది! అశేషపు డీ ఆశ్చర్యంగా చూస్తాను? తరలండి తరవాత త్రవ్విస్తారా బావులు?

సుబ్బా: అబ్బ! అల్లరి చేయకే కెళ్ళిస్తాను (క్షణం వ్యవధి)

* * *

శోభ: ఎప్పుడనంగా వెళ్ళారు, ఎప్పుడొస్తున్నారు?

సీతా: వాకిట్లో కాలెట్టారో లేదో పడగర్ల వర్షంలా మొదలెట్టావ్ ఇప్పుడేం ముచుకొచ్చింది?

శోభ: ముంచుకొనే వచ్చింది నాన్నకి. త్వరగా వెళ్ళి డాక్టర్ గిరి గార్ని పిలుచుకురండీ! యిక్కడ వున్నట్టే రావాలి లక్ష్మి జరోగి ట్లోకి మంచి చేసుకొని ఆ ఆస్తికాస్తా కాజేయాలని కాచుకూర్చుంది ఇంకా యిక్కడే వున్నారేం డీ? పరుగెత్తండి త్వరగా.

సీతా: వెళుతున్నానుండవే ఆ ముసలాయనకంటే ముందు నా కొట్టేస్తుంది నాపు. (క్షణం వ్యవధి. మళ్ళీ ముసలాయన దగ్గు)

* * *

లక్ష్మి: డాక్టరు ఆచారిగారి కోసం మీ చెప్పుడెళ్ళాడు నాన్నా!

శోభ: డాక్టర్ గిరిగారి కోసం మీ చిన్నల్లుడెళ్లాడు నాన్నా! గిరి గారంటే యీక్షయ వ్యాధులకు కెట్టింది కేసు.

(మిగతా 4వ పేజీలో)

శారదా ఫిలిమ్స్‌వారి 'జయభేరి' చిత్రంలో నాగేశ్వరరావు, అంజలీదేవి.

నీతిలహరి

స్పెచ్

పాపం పెద్దవాడు!

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఉన్నమాట అనటానికి నేను జంకేవాణ్ణికాను, రంగయ్యతాత విషయంలో మా వూరివాళ్ళ ప్రవర్తన నాకు కొంచెంకూడా నచ్చలేదు; అది అక్రమం, అసంబద్ధం, అనుచితం.

"ఆ రంగయ్యకు మతి పోయి నట్టుంది, వెర్రాయుపత్రికి పంపండర్రా!" అన్నాట్ట సుబ్బయ్య.

"బాటు డల్లెస్!" అని రంగయ్యకు పేరుపెట్టేవాడు వెంకటేశ్వర్లు అంటే అల్లుకుపోయేయుళా ఉండిగా; ఒక పింటెగాడు రంగయ్యతాత దేలుతో ఉండే పాడుబాయకు సైక్లోజెన్ బాంబు వేసుపెట్టాడు. "కాస్త అవిడ్రోజను పాడిపెడ్తావా ఏం మామా?" అని కిష్టయ్య రంగయ్య తాతను అడగటం నేను స్వయంగా విన్నాను.

అసలీ గొడవంతా చిలుబసయ్య ఎలెక్షనుకు నిలబడ్డప్పటినుంచీ ఆరంభమయింది. చినబసయ్యంటే ఊళ్ళో ఎవరికీ ఇష్టంలేని మాట నిజమే అందులోనూ గోవిందరావుకు ఎదురుగా నిలబడటంపెద్దపొరబాటు!

గోవిందరావు మీద గెలిచినా ఓడినా, ఆ శ్రీరాములైతే, జాత్రిగా డిపాజిట్లు భాళీ అయి ఉండేదు. శ్రీరాములకు లంచంపెట్టి రంగయ్య తాతే దరఖాస్తు పడియ్యకుండా చేశాడు.

నిజానికి రంగయ్యతాతకు బసవయ్యను గెలిపించాలనీ, ఆ గోవిందరావును ఓడించాలనీ బాగా పట్టుకున్నాడు. చినబసయ్య రంగయ్య చెప్పిన పిత్తల్లో ఊడేయనిపి అన్నాడ ఒకటీ, గోవిందరావు పార్టీల సంఘానికి తుమ్మక్కి ఇస్తున్నాడన్నది ఒకటీ రంగయ్యతాతకు బాగా చిరాత్తిం చాయి. పోతే శ్రీరాములు అనగా రంగయ్య చూస్తూ చూస్తూ నమ్మలేక పోయాడు శ్రీరాములు కాళీ, గబ్బిలమో ఎవరికీ తెలీదు; ఇవాళ చెప్పిన మాట రేపు చెప్పడు

చినబసయ్య ఎలెక్షన్లో గెలవటానికి – ఆశీ, ఓడటానికీ, డిపాజిట్టు పోగొట్టుకొనటానికీ అందాం – రంగయ్యతాత చాలా ఖర్చుపెట్టాడు. ఆ మొత్తం ఎంతో ఎవరికీ తెలియదు. దాన్ని "కొరియా బాంకు డిపాజిట్టు" అని పేరు పెట్టాడు.

కొంటె వెధవలు, "ఏం తాతా, కొరియా బాంకులో ఎంత వేశావ్?" అని అడిగారు

"కొరియ బాంకేమిట్రా?" అన్నాడు రంగయ్య అర్థంకాక.

రంగయ్యతాతను చూసి అందరూ నవ్వటంవరకు నేనూ ఒప్పుకుంటాను. ఆ తరువాత మా వూరివాళ్ళ ప్రవర్తన నాకు అక్రమంగా కనిపిస్తున్నది.

అసూయంటే రంగయ్య ప్రవర్తన సక్రమంగా ఉందా అని అడుగవచ్చు. ఉన్నదని నేనను కాని, అంతర్జాతీయ రాజకీయ దృష్ట్యా అందులో విద్వేషమేమీ లేదు.

రంగయ్య చేసిన మహోపకార మేమిటి? ఎన్నికలకు దరఖాస్తు పడేసినప్పటి నుంచీ చినబసయ్యను "మన మెంబరు" అని సాగాడు

ఎన్నికల ఫలితాలు తెలిశాక రంగయ్యతాత గోవిందరావు గెలుపును "నుర్తించ"లేదు. ఇది చాలా మందికి హాస్యాస్పదంగా కనిపించింది. "ఊళ్లో ఉన్న శేషగ్రోహులంతా గోవిందరావుకు సహాయం చేయటం వల్ల చిన బసయ్య ఓడిపోయాడని రంగయ్య ఆరోపిస్తున్నాడు; ఆ విషయం మనం జ్ఞాపకం ఉంచుకోవాలి రంగయ్య దబ్బుతిని బసయ్యకు ఓటువేస్తామన్నవారు కొల్లి గోవిందరావుకు వేశారు! గోవిందరావు గెలవటానికి రంగయ్య దబ్బు ఖర్చుపెట్టాడు? అలా ఇచ్చే ఓట్లు న్యాయమైన ఓట్లని నీతిలేదా డెవడైనా ఒప్పుకుంటాడా?

"ప్రజాభిప్రాయం, ప్రజాభిప్రాయం" అని అరిస్తే సరా? పోలింగుకు పూర్వమే రంగయ్యతాత వోటర్ల అభిప్రాయాన్ని కొనుక్కున్నాడు. దాని ప్రకారం చిన బసవయ్య అప్పటికే గెలిచాడు.

అందుకే ఎన్నికల అనంతరం కూడా రంగయ్య చిన బసవయ్యను "మెంబరు" అనటం జరుగుతున్నది. అంతకంటె మరేంలేదు.

చిన బసవయ్య ఓటమి అక్రమమని రజువుచెయ్యటానికి రంగయ్య ఎన్ని దావాలు వేశాడు, ఎన్ని కరపత్రాలు వేశాడు, ఎన్ని మీటింగులు చేయించాడు!

ఎన్నికైన ఇంత కాలానికూడా రంగయ్యగారి పెత్తనంకింద ఏ సమావేశం జరిగినా, అక్కర జరిగినా చిన బసవయ్యకు "మెంబరు" మర్యాదలన్నీ జరిగితీరతాయి. ఎవరూ సోరత్తనం. ఇదివరకటికి వచ్చినాకనే అన్ని వరసల్లోనూ!

ఇది అంతర్జాతీయ విధానం కాదా అని అడుగుతున్నాను. రంగయ్యతాతను "బాటుడెవిల్" అనే వాళ్ళు సమాధానం చెబితే బాగుంటుంది. డల్లెస్ చైనాను గుర్తించటంలేదు గాని, చైనాతీర ప్రాంతంపై చైనా ప్రభుత్వానికి ఎన్నిమైళ్ళదాకా హక్కున్నది తన యిచ్ఛానుసారం నిర్ణయిస్తున్నాడు! ఇది రెండు పేటల వుమ్మడిమంటారా? గుండె వుంటే అనుమనండి!

లేపు రంగయ్య మనుషులు కొన్ని వులు తీసుకుని గోవిందరావు ఇంటిని చుట్టు ముట్టుతాను అగ్ని ప్రమాదం జరగకుండా చూడటానికి గోవిందరావు, రంగయ్యను "ఇంటికస్తా" సమావేశానికి వచ్చినట్టు పిలుస్తాడా, పిలవడా?

అటువంటి అవసరం లేదనుకునే వాళ్ళు పత్రికలూ చదవరన్న మాట! వాళ్లకు అంతర్జాతీయ రాజకీయాలు బొత్తిగా తెలియవన్నమాట!

అవుంటారా? కాదంటారా? ఏ మంటారు?

సినిమా

విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రాలు

విజయకోట వీరుడు, పతివ్రత, అత్తా ఒక ఇంటి కోడలు, కార్తవరాయనికథ. ఈ చిత్రాలలో పతివ్రత, కార్తవరాయని కథ రాళ్ళిన్నా కోటా లక్షకు ఎదురు చూస్తున్నాయి.

అత్తా ఒక ఇంటికోడలు ఈ నెల 26 న విడుదల అవుతుందని తెలుస్తోంది.

విజయకోట వీరుడు అక్టోబరు 2 వ తేదీ విడుదలవుతుందని తెలుస్తోంది.

ఇటీవలట్టు, సతీసావిత్రి, పూర్వతీ కళ్యాణం నిర్మాణం పూర్తికావచ్చింది సమర్పకులు ప్రొడక్షన్ నెం. 1 12 కిళ్ళు తయారయ్యాయి. సారథి వారి ద్విభాషాచిత్రం నిర్మాణం చురుకుగా సాగుతోంది.

స్వీకారం

శ్రీ రమణ లేఖావళి

రచయిత్రి: శ్రీమతి సూరిశాస్త్రి

వెల: రూ॥ 1

ప్రతులకు: భారత్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, తులేరా బిల్డింగ్స్, 21, సుంకు రామచెట్టీస్ట్రీట్, మద్రాసు 1.

*

పిల్లలపువ్వులు

రచన: బొమ్మలు: శ్రీ బుజ్జాయి.

వెల: రు. 1-25 న. పై.

ప్రతులకు: బుజ్జాయి పబ్లికేషన్స్ 32 రామకృష్ణస్ట్రీట్, మద్రాసు-17

భీమా కార్పొరేషన్‌లోని 5222 మంది క్లర్కు ఆఫీసర్లలో 112 మందిని తీసివేశారనీ, వారి విషయం ఉద్యోగుల సంఘంతో సంప్రదిస్తున్నామని లోక్‌సభలో మంత్రి తెలియజేశారు.